నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతం

కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

గ్రూప్ 1ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్ నగరం హంటర్ రోడ్‌లోని గ్రీన్ వుడ్ పాఠశాల, ఫాథర్ కొలంబో ఇన్ స్టూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాల పరీక్ష కేంద్రాల ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరు గుతున్న గ్రూప్ 1ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు.



బయో మెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరును,పరీక్ష కేంద్రంలోని సీసీటీవీల పనితీరును చూశారు. రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశా లను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రంలో ఉన్న మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడా లని ఇన్విజిరేట్లరకు సూచించారు. 144సెక్షన్ అమలును, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట చీఫ్ సూప రెంటెండెంట్లు, ఇన్విజిలేటర్లు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు తదితరులు ఉన్నారు. జిల్లాలో పరీక్షకు 9902 మంది అభ్యర్థులకు గాను 6622 మంది 72.8 శాతంతో హాజరయ్యారని తెలిపారు.

ఓటింగ్ తగ్గినా.. కాంగ్రెస్‌దే విజయం

మూడోస్థానానికే పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఆందోళన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పూర్వ వైభవాన్ని కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికలకు, పార్లమెంటు ఎన్నికలకే సుమారు 6 నెలల్లోనే ఆ పార్టీ పతనావస్థకు చేరుకోవడం ఆ పార్టీ శ్రేణులను నివ్వెరపరిచింది. కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే స్వల్పంగా ఓటింగ్ తగ్గినా, పార్టీ విజయం సాధించింది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 5లక్షల3వేల 298 ఓట్లు వచ్చాయి. పార్లమెంటు ఎన్నికలకు వచ్చే సరికి బీఆర్ఎస్‌కు 2లక్షల30వేల820 ఓట్లు మాత్రమే వచ్చాయి. 6 నెలల్లోనే బీఆర్ఎస్‌కు 2లక్షల72వేల478 ఓట్లు తగ్గాయి. బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 1లక్షా56వేల278 ఓట్లు రాగా, పార్లమెంటు ఎన్నికల్లో 3లక్షల55వేల875 ఓట్లు వచ్చాయి. అంటే బీజేపీకి పార్లమెంటుకు వచ్చేటప్పటికీ 1లక్షా99వేల 597 ఓట్లు పెరిగాయి. గణాంకాలను పరిశీలిస్తే బీఆర్ఎస్ వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో మూడోస్థానానికే పరిమితమైంది. ఈ 5నియోజకవర్గాల్లో బీజేపీకి అసెంబ్లీ కంటే గణనీయంగా ఓటింగ్ పెరిగింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఓటింగ్ బీజేపీకి తరలినట్టు స్పష్ట మవుతుంది. ఈ క్రమంలోనే బీజేపీ పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మొదటి స్థా నంలోకి రాగా, 4 నియోజకవర్గాల్లో రెండోస్థానానికి ఎదిగింది.



ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్‌పార్లమెంటు నియోజకవర్గంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలల్లో ఆయా రాజకీయ పార్టీలకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో వచ్చిన ఓటింగ్ కంటే పార్లమెంటు ఎన్నికల్లో స్వల్పంగా ఓటింగ్ తగ్గింది. బీఆర్ఎస్ తన స్థానాన్ని నిలపెట్టుకోలేక చతికిలపడింది. బీజేపీ అనూహ్యంగా తన ఓటింగ్‌ను పెంచుకుంది. వరంగల్ తూర్పులో బీజేపీ, కాంగ్రెస్‌పై ఆధిక్యాన్ని సాధించగా, వర్ధన్నపేట, వరంగల్‌పశ్చిమ, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ మూడోస్థానానికి దిగజారడం గమనార్హం. ఈ నియోజకవర్గాల్లో బీజేపీ అనూహ్యంగా రెండోస్థానానికి చేరింది. బీఆర్ఎస్ ఓటింగ్, బీజేపీకి తరలిపోవడం వల్లే ఈ అనూహ్య పరిణామం సంబవించిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

స్వల్పంగా తగ్గిన కాంగ్రెస్ ఓటింగ్

అసెంబ్లీ ఎన్నికలకంటే పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ తగ్గిన విషయం విదితమే. ఈ క్రమంలో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటింగ్ స్వల్పంగా తగ్గింది. అసెంబ్లీలో వచ్చిన ఓటింగ్ స్వల్పంగా తగ్గడం గమనార్హం. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి 6 నియోజకవర్గాల్లో స్పష్టమైన మెజార్టీ వచ్చింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ కంటే బీజేపీకి 7,954 ఓట్ల మెజార్టీ వచ్చింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో స్వల్పంగా 2,789 ఓట్ల మెజార్టీనే కాంగ్రెస్‌కు దక్కింది. మిగిలిన 4 నియోజకవర్గాల్లో ముఖ్యంగా స్టేషన్ ఘన్‌పూర్‌లో అత్యధికంగా 54 వేల 425 ఓట్ల భారీ మెజార్టీ కాంగ్రెస్‌కు దక్కింది. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. బీఆర్ఎస్ నుండి పోటీ చేసిన కడియం శ్రీహరి 7,779 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఎన్నికల ఫలితానంతరం 'కడియం' తన కూతురు కావ్యతో పాటు కాంగ్రెస్‌లో చేరడం, కడియం కావ్య పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన విషయం విదితమే. 'స్టేషన్' నుండి పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీని సాధించడంలో 'కడియం' సక్సెస్ అయ్యారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్ నాగరాజు కేవలం 19,548 ఓట్ల మెజార్టీతో గెలవగా, పార్లమెంటు ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుండి 36 వేల 811 ఓట్ల భారీ మెజార్టీ వచ్చింది. పరకాల నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి కేవలం 7,941 ఓట్ల మెజార్టీతో గెలవగా, పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి కావ్యకు 31 వేల 559 ఓట్ల భారీ మెజార్టీ దక్కింది. పాలకుర్తి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డికి 47 వేల 634 ఓట్ల భారీ మెజార్టీ రాగా, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కావ్యకు 39 వేల 415 ఓట్ల మెజార్టీ వచ్చింది. పాలకుర్తి నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికల్లో 8,219 ఓట్ల మెజార్టీ తగ్గింది. భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు 52 వేల 699 ఓట్ల భార మెజార్టీతో విజయం సాధించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడ కావ్యకు 39,832 ఓట్ల మెజార్టీ వచ్చింది. 13 వేల 267 ఓట్ల మెజార్టీ భూపాలపల్లిలో కాంగ్రెస్‌కు తగ్గింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి 15 వేల 331 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ కావ్యకు 2,789 ఓట్ల మెజార్టీ మాత్రమే వచ్చింది. 'పశ్చిమ'లో 12 వేల మెజార్టీ తగ్గింది.

కాంగ్రెస్‌కు ఇదే అత్యధిక మెజార్టీ

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య 2లక్షల20వేల భారీ మెజార్టీతో విజయం సాధించారు 2009లో కాంగ్రెస్ అభ్యర్థి సిరిసిల్ల రాజయ్య 1లక్షా 24వేల661 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన అత్యధిక మెజార్టీ ఇదే. తాజాగా ఈ రికార్డును కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ కడియం కావ్య బ్రేక్ చేసి 2 లక్షల 20 వేల భారీ మెజార్టీని సాధించారు. ఈ నియోజకవర్గంలో రెండో మహిళా ఎంపి డాక్టర్ కడియం కావ్య కావడం గమనార్హం. 1984లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ టి. కల్పనాదేవి, తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కమాలుద్దీన్ అహ్మద్‌పై 8,456 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించింది. ఈ నియోజకవర్గం నుండి తొలి మహిళ ఎంపి డాక్టర్ టి. కల్పనాదేవి కావడం విశేషం.

బీఆర్ఎస్ ధమాల్..

పార్లమెంటు ఎన్నికల్లో ఘోరమైన ఫలితాలు రావడంతో బీఆర్ఎస్ చతికిలపడింది. వరంగల్ పార్ల మెంటు నియోజకవర్గంలో 2014 నుండి వరుసగా మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీలతో విజయం సాధించారు. 2014లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కడియం శ్రీహరి అత్యధికంగా 3 లక్షల 92 వేల 574 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచారు. అనంతరం 'కడియం' డిప్యూటీ సీఎం కావడంతో ఎంపి పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగిన పసునూరి దయాకర్ 4.59 లక్షల భారీ మెజార్టీతో విసయం సాధించారు. 2019 ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పసునూరి దయాకర్ 3.50లక్షల భారీ మెజార్టీతో గెలిచారు. అలాంటి బీఆర్ఎస్ తాజా పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గంలోని 5అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీకంటే వెనుకంజలో మూడోస్థానానికి పరిమితం కావడం ఆ పార్టీ దుస్థితికి అద్దం పడుతుంది. ఏదేమైనా 'కడియం'పై వ్యక్తిగత దూషణలకు దిగి ఆయన్ను ఓడించాలని బీజేపీకి పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు సహకరించడం బీఆర్ఎస్‌ను పాతాళానికి దించింది.

నెక్కొండ హైస్కూల్ టీచర్ కిషోర్‌కు ఇస్రో ఆహ్వానం

ఐదు రోజుల శిక్షణకు అవకాశం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు పూస కిషోర్‌కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్, ఇస్రో ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణకు అవకాశం దక్కింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (ఐఐఎస్ఆర్) సంయుక్తంగా పాఠ శాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ ఇస్తున్న శిక్షణలో కిషోర్‌కు అవకాశం లభించింది. స్థానిక ఉన్నత పాఠశాలలో హిందీ పండితుడిగా పని చేస్తున్న కిషోర్ హిందీ బోధనతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీ, స్కూల్ ఇన్నోవేటివ్ ఛాలెంజెస్ తదితర కార్యక్రమాలలో



కొన్నేళ్లుగా చురుకుగా పాల్గొంటూ శాస్త్ర, సాంకేతిక అంశాలపై తన ఆసక్తిని కనబరుస్తుంటారు. ఈ క్రమంలో జూన్ 10నుంచి 14వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కిషోర్‌కు చోటు దక్కింది. స్పేస్ టెక్నాలజీ- దాని అనువర్తనాలు అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ఆన్‌లైన్ శిక్షణ కార్య క్రమానికి కిషోర్‌కు అవకాశం రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిషోర్‌ను స్టేట్ కన్స్యూమర్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు అభినందించారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయుకుడికి

ఎమ్మెల్యే నాగరాజు భరోసా

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిక్కొండ లింగాలు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదివారం లింగాలు ఇంటికెళ్లి పరామర్శించారు. కుటుంబానికి అండగానే నేను ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజురెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మాణి శేఖర్‌రావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్లు గుజ్జ రవీందర్‌రెడ్డి, పొశాల వెంకన్నగౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, మైనార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అక్బర్, ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్‌గౌడ్, కట్ర్యాల దేవస్థాన చైర్మన్ కట్ట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం డివిజన్ అధ్యక్షుడిగా రంజిత్

నవతెలంగాణ-కాశిబుగ్గ

అఖిలభారత పద్మశాలి సంఘం 19వ డివిజన్ అధ్యక్షునిగా వివేకానంద కాలనీకి చెందిన క్యాతం రంజిత్ నియమితులయ్యారు. ఆదివారం వివేకానంద కాలనీలో జరిగిన పద్మశాలి సంఘం సమావేశంలో అఖిల భారత పద్మశాలి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ వద్నాల నరేందర్ 19వ డివిజన్ అధ్యక్షునిగా క్యాతం రంజిత్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం నియమావళికి లోబడి పద్మశాలి సమాజ ఐక్యత సంక్షేమము, అభివద్ధి కోసం సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘం పటిష్టతకు కషి చేయాలని రంజిత్‌కు సూచించారు. అనంతరం 19వ డివిజన్ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా క్యాతం రంజిత్ గౌరవ అధ్యక్షుడిగా బొద్దుల కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గూడూరు కష్ణ, ఉపాధ్యక్షులుగా వంగరి రాంప్రసాద్, చిలగాని రమేష్ ప్రధాన కార్యదర్శిగా కుందరపు గోపి, ములుక సురేష్ ,దుస్సా కష్ణ, కూరపాటి మహేష్, కోశాధికారిగా కుందారపు రాజు, బింగి ప్రకాష్ బొద్దుల శ్రీమన్, నరేందర్ రంగు శ్రీధర్ ముఖ్య సలహాదారులుగా గొల్లపల్లి రాజ్ కుమార్, బెతి సత్యనారాయణ,,గుండు శ్రీనివాస్, వేముల నాగరాజు, సాంబయ్య, విజయ్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సుదర్శన్, కొమురయ్య దామోదర్, నగేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారం పరిధి లోని గుంటూరుపల్లిలో తాటికాయల ఉపేందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి అతడికి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమం లో నాయకులు లచ్చు నాయక్, ఎస్కే మహ్మద్ ఆలీ, భూషయ్య, బానోతు భాస్కర్, వడ్లకొండ శ్రీనివాస్, కోదాటి రాజు పాల్గొన్నారు.

మండలంలోని అన్నారం షరీఫ్ పెద్దతండా బూత్ కన్వీనర్ భూక్య మోహన్‌నాయక్ కుమారుడు తరుణ్ నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నారు. ఈ క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ సందర్శించి తరుణ్ నాయక్ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్,నాయకులు లచ్చు నాయక్, వీరన్న నాయక్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల హామీలు వెంటనే నెరవేర్చాలి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చినా హామీలను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు కొత్త సంపత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి కోరారు. రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు నెక్కొండలో ఉద్యమ ఉద్యమకారులు నిరసన వ్యక్తం చేసి తమ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి 250 గజాల స్థలం ఇవ్వాలని, జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ఇచ్చే విధంగా పెన్షన్ ఇవ్వడంతోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అమరవీరుల కుటుంబాలకు వెంటనే ఆదుకోవాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి ఉద్యమ కారులను గుర్తించి బస్‌పాస్‌లు, వివిధ సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల సంఘం మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి , ఎండి మహబూబ్ పాషా, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, మండల ఉపాధ్యక్షులు మదాసు యాకయ్య , జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లి ఉమ, శాడ సరిత, మండల ఉపాధ్యక్షురాలు శాడా అనిత, పరిపాటి ఇంద్రసేనారెడ్డి, బండారి సారయ్య, ముడుసు కొమ్మలు, మేండే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు ఉప్పునూతుల లింగమూర్తి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి. జిల్లా కార్యదర్శి కొడగాని రాజీరు . గౌరవ్ అధ్యక్షులు వీర సింగ్, మండల కార్యదర్శి మెడికల్ లక్ష్మణ్‌రెడ్డి, కోశాధికారి సింగారపు సునీల్‌కుమార్, బానోత్ గణేష్, నూకల ముత్తయ్య, శీలం రాజు, మైదం పోశాలు పాల్గొన్నారు.



మంగల్‌బోడు తండాలో వరిధాన్యం చోరీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగల్ బోడు తండాకు చెందిన రైతు మాలోత్ వీరన్నతో సహా మరి కొందరు రైతులు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబెట్టారు. ఈ క్రమంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వరి ధాన్యాన్ని శనివారం రాత్రి ఎత్తుకెళ్లినట్లు బాధితులు వాపోతున్నారు. సుమారు 5ట్రాక్టర్ల లోడ్ ధాన్యం దొంగిలించారని బాధిత రైతులు ఆరోపించారు. సంబంధిత పోలీసు అధికారులు స్పందించి వెంటనే విచారణ చేపట్టి న్యాయం చేయాలని రైతులు కోరారు.

వర్షపు నీరు నిలువకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి

బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

నగరంలో వర్షపు నీరు నిలువకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఆదివారం కమీషనర్ క్యాంప్ కార్యాలయంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో వివిధ పథకాల కింద అభివద్ధి పనుల పురోగతి, వర్షాకాలంలో ముంపు నివారణకు కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాల పై కమీషనర్ సుదీర్ఘంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. బల్దియా వ్యాప్తంగా స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివద్ధి పనుల పురోగతి పై సమీక్షించిన కమీషనర్ ఇప్పటివరకు మొదలై పూర్తి కాని పనులు, మధ్యలో ఆగిపోయిన పనులు, నూతనంగా టెండర్ పూర్తయి ఇంకను మొదలుకానీ, పనులు, అందుకు గల కారణాలను ఎస్ఈని అడిగి తెలుసుకొని త్వరితంగా ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో ముంపు నివారణకు కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా అధికారులు కమీషనర్‌కు తెలియజేస్తూ వర్షాకాలం నేపథ్యంలో నీటి ప్రవాహ స్థితి గతులు ఎలా ఉంటాయి, ఒక వేళ ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలు డ్రైన్ ల స్థితి గతులు, నగరంలోని ప్రధాన నాలుగు నాళాలు, భద్రకాళి చెరువులోకి వర్షం నీరు ఎలా చేరుతుంది భారీ వర్షం కురిసే క్రమంలో కాలనీ లు ముంపు కు గురికాకుండా చేపట్టాల్సిన చర్యలపై కూలంకషంగా అధికారులతో చర్చించారు. గతంలో రూ.158 కోట్లతో నిర్మించాలని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని టెండర్ దశలో ఉందని కమీషనర్ కు తెలిపారు. సర్ ప్లస్ వాటర్ ను ఏవిధం గా తొలగించాలో అందుకు తగ్గ ప్రణాళిక లతో సిద్ధం గా ఉండాలని కమీషనర్ సూచించగా టీయు ఎఫ్ఐడిసి లో దీర్ఘ కాల ప్రణాళిక లో భాగం గా రూ.250 కోట్ల తో ఇరి గేషన్ శాఖ ద్వారా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సి



ఉందని అధికారులు కమిషనర్‌కు తెలిపారు.

నగరంలోని బంధం చెరు వు ప్రాంతంలో ఆర్అండ్‌బి శాఖ ద్వారా గతంలో సామర్థ్యం మేరకు కల్వర్టులు నిర్మించకపోవడం వల్ల హన్మకొండలోని కొన్ని ప్రాంతాలు భారీ వర్షాలు కురిసే క్రమంలో జలమయం అవుతున్నాయని, వాటి స్థాయి పెంచడం వల్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. హన్మకొండ అంబేద్కర్ భవన్ ప్రాంతంలో డ్రైన్ సెక్షన్లు ఇరుకుగా ఉండ డం వల్ల సమీప కాలనీ ప్రాంతాలు భారీ వర్షం కురిస్తే జలమయం అవుతున్నాయని, ఆయా డ్రైన్స్ విస్తరించాలని తెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలని, కచ్చా కాలువలు తీయడం ద్వారా నీరు నిలువ కుండా చూడాలని అన్నారు. భారీ గా నీరు నిలిచే ప్రాంతాల్లో సక్షన్ జెట్ యంత్రాల ద్వారా తొలగిం చాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ లు కష్ణారావు ప్రవీణ్ చంద్ర సిఎం హె చ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈ లు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, డిఈ లు రవి కుమార్, సారంగం, రవికిరణ్, ఎస్ఎఫ్ఓ దయానంద్ పాల్గొన్నారు.

అనుమానస్పదస్థితిలో మహిళా మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని సుతారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఎండీ మీరా (45)అనుమానాస్పద స్థితిలో తెల్లవారుజామున మృతి చెందినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... నెక్కొండ గ్రామంలోని ఎస్టీ కాలనీలో తురక వెంకటేశ్వర్లు అనే సుతారి మేస్త్రీ వద్ద మీరా,



ఆమె భర్త అరాఫత్ అలీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా ఉదయగిరి గ్రామానికి చెందిన మీరా ఆమె భర్త అరాఫత్ అలీ కొంతకాలంగా సుతారి పని చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి భోజనం చేసిన తర్వాత భార్యాభర్తలు ఇద్దరూ బిల్డింగ్ మీద పడుకున్నారు. రాత్రి సమయంలో వారిద్దరి మధ్య చిన్న గొడవ జరగగా, మేస్త్రి వెంకటేశ్వర్లు, సహ పనివారు సర్ది చెప్పారు. ఆదివారం ఉదయం 6గంటల సమయంలో మేస్త్రి భార్య తురక లక్ష్మీదేవి బిల్డింగ్ మీద పడుకున్న కూలి వారిని లేపేందుకు వెళ్లగా మీరా చనిపోయి ఉన్నట్లు గుర్తించగా మేస్త్రి, పోలీసులకు సమాచారం అందించారు. మతురాలి భర్త అరాఫత్‌అలీ ఆ ప్రదేశంలో కనిపించలేదని, మతురాలి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, తాపీ మేస్త్రి తురక వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్‌లో ఇటీవల హఠాత్తుగా మరణించిన గోలి వేణు కుటుంబానికి ఆదివారం చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సాయం అందించారు. ఆదివారం వేణు దశదినకర్మ సందర్భంగా అతనితో పదో తరగతి



(1995-96 బ్యాచ్) చదువుకున్న స్నేహితులు హాజరై వేణు కుటుంబానికి రూ.10,300 అందించారు. కార్యక్రమంలో హరిప్రసాద్, శ్రీకాంత్, విజయ్, రఫీక్, లాకుం శ్యామ్,క్యాతం రవీందర్, ముడుతనపల్లి సురేష్, ధర్మాజీ రవి, గణేష్, ప్రతాప్, ఏకాంబరం, కుమారస్వామి, సతీష్, సంతోష్, పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం అనంతారం గ్రామ మాజీ సర్పంచ్ తౌటి దేవేందర్-శ్రీలత దంపతులు తమవంతు విరాళంగా 25,116లు ఆయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.

టీడీపీ గెలుపు పట్ల స్వీట్స్ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ఘన విజయం సాధించడంపై ఆ పార్టీ అభిమానులు ఆదివారం నగరంలోని జకోటియ కాంప్లెక్స్ వద్ద స్వీట్స్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జగన్మాత వైట్‌హౌస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, దేశానికి ఎంతో అవసరం అన్నాడు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

అసంఘటిత కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని శాయంపేట, మైలారం, పత్తిపాక గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ, సిఎస్సి హెల్త్ కేర్ వెల్నెస్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆదివారం అసంఘటిత కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. మొబైల్ మెడికల్ క్యాంపు వాహనంలో ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. కార్మికుల నుండి రక్త, మూత్ర నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఎస్సి హెల్త్ కేర్ జిల్లా కోఆర్డినేటర్ హరీష్ మాట్లాడుతూ ఈ ఆరోగ్య శిబిరం ద్వారా కార్మికులందరికీ బిపి, షుగర్, కంటి, వినికిడి, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంపులో సేకరించిన రక్త, మూత్ర నమూనాలను లాబరేటరీలో పరీక్షించి కార్మికులకు సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ వారం రోజుల లోపల ఇంటి వద్దకే తీసుకువచ్చి అందించడం జరుగుతుందన్నారు. వారి ఆరోగ్య స్థితిని బట్టి తగిన సలహాలు, సూచనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్లు నాగరాజు, ప్రవీణ్, కార్మికులు పాల్గొన్నారు.





ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో 1998-99 పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం 25ఏండ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్‌జూబ్లీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ హెచ్ఎం జనార్దన్‌స్వామి, టీచర్ కష్ణవేణి, పీఈటీ వజ్ర పాల్గొని మాట్లాడారు. 25ఏండ్ల తర్వాత గత స్మృతులను స్మరించుకునేందుకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలోని తీపి జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరు వేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలు, మెమొంటోలు, పుష్పగుచ్చాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుట్ట శ్రీలత, మూడిక సంధ్య, భార్గవి, కవిత, జ్యోతిలక్ష్మి,స్వప్న, ఎండి ఫెరోజ్, జి శ్రీలత, రజిని, స్వరూప పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ-సుబేదారి



పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆదివారం కార్పొరేటర్ మానస రాంప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించగా మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసి శుభకాంక్షలు తెలిపి సన్మానించారు.

మృతుడి కుటుంబానికి 'కడియం' పరామర్శ

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని మల్లి కుదుర్లకు చెందిన మాజీ సర్పంచ్ భట్టు రాజ య్య (82) మతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం వెంట ఎంపీటీసీ బాల్నె వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోదల రాజిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

'పొన్నం'పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ ఉద్యమ నాయకుడు, గౌడ ముద్దుబిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించమని, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని టీపీసీసీ గీతాసెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్‌గౌడ్ హెచ్చరించారు. గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జంక్షన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ ముద్దుబిడ్డ రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వలేక నిందలు వేయడం కౌశిక్‌రెడ్డికి తగదన్నారు. మరోసారి తప్పుడు కూతలు కూస్తే యావత్ తెలంగాణ గౌడ సమాజం చూస్తూ ఊరుకోదని కౌశిక్‌రెడ్డిని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఘాటుగా హెచ్చరించారు.

జాతీయ చిత్రకారుడు రాజేశ్వర్‌కు రాజేష్‌ఖన్నా అభినందన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైదరాబాద్ నగరంలోని కింగ్స్ కోహినూర్ క్రౌన్ కన్వెన్షన్‌లో తొలిసారి నిర్వహిస్తున్న ఇండియా ఆర్ట్ ఫెస్టివల్‌లో వరంగల్‌కు చెందిన గంగపుత్రుడు, ప్రముఖ జాతీయ చిత్రకారుడు నన్నుట రాజేశ్వర్ గంగపుత్ర హైదరాబాద్ ఆర్ట్ సొసైటీలో ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్‌ఖన్నా సందర్శించారు. ఈ సందర్భంగా చిత్రకారుడు రాజేశ్వర్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం రాజేష్‌ఖన్నా మాట్లాడుతూ రాజేశ్వర్ వేసిన చిత్రాలు తన చిన్న తనం నాటి గంగపుత్ర మహిళలు చేపల చెరువు వద్దకు తాగునీటి కోసం బిందెలతో వచ్చి ముచ్చట్లు పెడుతున్న, చేపల అమ్మకాల కళాఖండాలు అతని చిత్ర నైపుణ్యానికి ప్రతీకలని కొనియాడారు. గంగపుత్రుల కుల వత్తి చేపల వేట, చేపల అమ్మకాలను నేటి తరానికి తెలియజేయడం అభినందనీ యమన్నారు. రాజేశ్వర్ లాంటి చిత్రకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పర్యాటక శాఖ ద్వార చిత్ర కళాకారులకు ప్రోత్సాహం అందించాలని కోరారు.

హ్యూమన్‌రైట్స్ మండల అధ్యక్ష,ఉపాధ్యరాలి నియామకం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ వుమెన్‌సెల్ ఎల్కతుర్తి మండల అధ్యక్షురాలుగా లోకిని స్వరూపను, ఉపాధ్యక్షురాలుగా అంబాల స్వరూపను నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు వెన్నెరి గోపీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటున్న లోకిని స్వరూప, అంబాలా స్వరూపలను నియమించడం ద్వారా ఈ ప్రాంతంలో సివిల్ రైట్స్‌తో పాటు, హ్యూమన్‌రైట్స్‌ను పరిరక్షిస్తారని ఈనియమకం చేపట్టినట్లు ఆయన తెలిపారు.

'రాంరెడ్డి' మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల కేంద్రనికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కొడకండ్ల రాంరెడ్డి గుండెపోటుతో శనివారం మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదివారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కాంగ్రెస్ పార్టీకి రాంరెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని మాజీ వార్డు సభ్యులు బానోతు వీరన్న ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేమానికి ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కల్వాల జర్నలిస్టు కోండ్రెడ్డి యాకుబ్‌రెడ్డి తండ్రి మృతి చెందగా ఆ కుటుంబం సభ్యులకు సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట పీసీసీ సభ్యులు దస్రునాయక్, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కదిరి సురేందర్, తరాల వీరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పొట్టకొడుతున్న యూనివర్సిటీ అధికారులు

కేయూ యూనివర్సిటీకి రెగ్యూలర్ వీసీని నియమించాలి

హాస్టల్స్ డైరెక్టర్ తక్షణమే రాజీనామా చేయాలి

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా వారి పొట్ట కొడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. ఆదివారం కామన్ మెస్‌లో విద్యార్థులందరూ పూర్తిగా భోజనం చేయకముందుకే మెస్‌లో 1.15గంటలకే అన్నం, కూరలు అయిపోయాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం విద్యార్థులకు చికెన్ పెట్టాల్సి ఉన్నప్పటికీ వారికి అవేమీ పెట్టకుండా కుళ్లిపోయిన కోడిగుడ్లను పెండుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో దాదాపు 10,15రోజుల నుండి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో మెనూ పాటించకుండా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ఈ విషయమై వారం రోజుల క్రితమే హాస్టల్స్ డైరెక్టర్ చెప్పామని, అయినా సమస్యను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు ఫోన్ చేసి సమస్యలను విన్నవిస్తే విద్యార్థులనే దూషిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం రోజు అన్నం తర్వాత అడిపోవడంతో సుమారు వందమంది భోజనం చేయలేదని, దీనికి హాస్టల్ డైరెక్టర్ బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేయూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవన్, ప్రదీప్, అజయ్, సందీప్, మంగీలాల్, శ్రీకాంత్, అవినాష్, వినయ్ రత్నాకర్, సాయి పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. ఆదివారం కలెక్టర్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. కేంద్రాల్లోని అధికారులతో మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులకు కల్పించిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకుని సంతప్తి వ్యక్తం చేశారు. ఈ పరీక్షకు 22,665 మంది అభ్యర్థులకు గాను 17, 834 అంటే 78.69 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలో పిలిమినరీ పరీక్ష సజావుగా జరిగినట్లు తెలిపారు.

గ్రూప్ 1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీపీ

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్1 పరీక్ష నేటి ఉదయం ప్రారంభమైంది. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గ్రూప్ 1 పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్ల పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన కనీస వసతులపై సిపి ఆరా తీశారు.

తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేయాలి

పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు రక్తదానం

నవతెలంగాణ-నయీంనగర్



తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం, రక్తం అవసమయ్యే వారి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్‌రావు పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు కోరారు.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొహమ్మద్ ముస్తాక్ నెహల్ జన్మదిన సందర్భంగా ఆదివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ సుబేదారిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి అతిథిగా రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్‌రావు పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, రెడ్‌క్రాస్ జిల్లా సభ్యులు బిల్లా రమణారెడ్డి విచ్చేసి ప్రారంభించి రక్తదానం చేసిన రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఈవీ శ్రీనివాస్‌రావు, బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానంతో తల సేమియా బాధితులకు పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించారు.రక్తదాతలు తలసేమియా పిల్లల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో బత్తిని శ్రీనివాస్‌రావు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు రంగు సుధీర్, చిన్న కాంగ్రెస్ నాయకులు రావుల ధనుంజయ్, రక్త దాతలు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆల్-నూర్ బిర్యానీ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ, గోపాల్పూర్ రోడ్డులోని ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ - నూర్ బిర్యాని సెంటర్ ను స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రహీమునిసా బేగం లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిర్యానీ సెంటర్ ప్రొప్రైటర్ జరీనా ఖాన్ మాట్లాడుతూ నగర ప్రజలకు రుచికరమైన దమ్ బిర్యాని తో పాటు అన్ని రకాల చికెన్ మటన్ బిర్యానీలను అందించాలనే ఉద్దేశంతో ఆల్-నూర్ బిర్యాని సెంటర్‌ను హనుమకొండ గోపాల్పూర్ రోడ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఎస్‌పీబీ ది ఫ్యాషన్ హబ్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ కేఎల్ఎన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌పీబీ ది ఫ్యాషన్ హబ్‌ను ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ గొల్లపల్లి భార్గవ్ మాట్లాడుతూ నగర ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరకు అందించాలనే ఉద్దేశంతో ఎస్‌పీబీ ది ఫ్యాషన్ హబ్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ షాపులో బ్రాండెడ్ జీన్స్, షర్ట్స్, షఉస్ కంప్లీట్ మెన్స్ వేర్ మల్టీ బ్రాండెడ్‌లో లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, మిత్రులు, కుంటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ అడ్వాన్స్-2024 ఫలితాల్లో 'శివాని' ప్రభంజనం

- ఐఐటీ ఫలితాలలో జాతీయ స్థాయి ర్యాంకులు

- సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చుదిచడం 'శివాని'కే సాధ్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఐఐటీ అడ్వాన్స్ 2024 ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి పరీక్షలో అద్భుత ప్రతిభ కనబర్చినట్లు శివాని కళాశాల కరెస్పాండెంట్ టి. స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఐఐటీ 2024ఫలితాలలో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ కళాశాలలో అద్భుతమైన శిక్షణ అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం మంచి అకాడమీ ప్రోగ్రామింగ్ ప్రణాళిక ద్వారా ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. శివాని కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతరం పర్యవేక్షణ చేయించడం, సాధారణ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నైపుణ్యంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోనే ఈ విజయాలు సాధించగలిగామని పేర్కొన్నారు. జాతీయస్థాయి పరీక్షలలో కే. పథ్వీరాజ్ 105 ర్యాంక్, బి బన్నీ 286 ర్యాంక్, బి థామస్483వ ర్యాంక్, ఎం.కిషోర్ 1054, డి. అఖిల్ 1225, బి నోయల్ 1341, బి అశోక్ 1671రాంకులు సాధించినట్లు చెప్పారు.

కొన్నేండ్లుగా కార్పొరేటర్ విద్యా సంస్థలకు దీటుగా శివానీ కళాశాల విద్యార్థులు ఫలితాలను సాధిస్తూ ఆదివారం ప్రకటించిన ఐఐటీ అడ్వాన్స్ 2024 ఫలితాలలో ర్యాంకులు సాధించడంతో విద్యార్థులను కరస్పాండెంట్ స్వామి అభినందించారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి. సురేందర్‌రెడ్డి, డైరెక్టర్స్ వి. చంద్రమోహన్, టి రాజు, ఎస్ రమేష్, ఏ మురళీధర్,వి సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల శ్రమ ఫలితం కష్టజీవులకే దక్కాలి : ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-తొర్రూరు

కార్మిక వర్గం తమ రెక్కలు ముక్కలు చేసుకుని శ్రమ శక్తిని ఖర్చు చేస్తుంటే ఆ శ్రమ ఫలితం కార్మికులకు దక్కటం లేదని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం ఐఎఫ్టియు తొర్రూర్ ఏరియా మూడవ మహాసభ స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడారు. కోట్లాదిమంది శ్రమనే ఆస్తిగా నమ్ముకున్న కార్మిక వర్గం ఒకవైపు, పరాన్న జీవులుగా మారిన పెట్టుబడిదారి సామ్రాజ్యవాద దోపిడీదారులు ఒకవైపు నిలిచారని అన్నారు. మన ఓట్ల ద్వారా అధికారంలోకి వస్తున్న రాజకీయ పార్టీలు కష్టజీవుల వైపు కాకుండా ధనికుల వైపు నిలబడటం ఇప్పటివరకు జరుగుతుందని అన్నారు. దేశంలోని అన్ని రంగాల కార్మికులు అహర్నిశలు చెమటను చిందించినా పూటగడవటం కష్టంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 76 కనీస వేతనాల జీవోలను విస్మరించి తక్కువ వేతనాలు ఇవ్వాలని గెజిట్ విడుదల చేయటం కార్మిక ద్రోహం అన్నారు. గత ప్రభుత్వం ఈ జీవోలను పెండింగ్‌లో పెట్టగా నేటి కాంగ్రెస్ సర్కార్ పెట్టుబడిదారుల యజమానుల ఒత్తిడికి లొంగి కార్మికులకు తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు.

నూతన కార్యవర్గా ఎన్నిక..

అనంతరం ఇఫ్ట్ జిల్లా కోశాధికారి కే సంపత్ కుమార్ నూతన కార్యవర్గాన్ని 15 మందితో ప్రవేశపెట్టారు. అధ్యక్షునిగా శ్రీరాం పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఏరుగొండ కొమరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి షరీఫ్, సహాయ కార్యదర్శిగా బానోతు రామ్ లాల్, కోశాధికారిగా సెగం వెంకన్నతో పాటు మరో 10మంది కార్యవర్గ సభ్యుల్ని ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. జిల్లా నాయకులు చింత నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రంగాల నుండి కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మహాసభల ప్రారంభ సూచికగా ఐ ఎఫ్ టి యు జెండాను గుండాల సోమ నరసయ్య ఆవిష్కరించారు.

గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం

ఇనుగుర్తి అధ్యక్షుడిగా కూటికంటి మధు గౌడ్

నవతెలంగాణ- ఇనుగుర్తి

గౌడ కులస్తులందరిని ఐక్యంగా ఉంచుతూ, తమ అస్తిత్వాన్ని కాపాడుతూ, ఆర్థిక అవసరాల కు గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం ఉపయోగపడుతుందని గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధుగౌడ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో వద్దిరాజు నారాయణ పార్క్‌లో సమావేశమైన గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం 100మంది సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూటికంటి మధు గౌడ్,ఉపాధ్యక్షులు గా కందునూరి చిన్న శ్రీను, కందునూరి కార్తీక్, గండు అజయ్, గద్దం శ్రీకాంత్, బండారి మధు, ప్రధాన కార్యదర్శిగా గండి అశోక్, కోశాధికారిగా వేముల శ్రీనివాస్,, సంయుక్త కార్యదర్శులుగా పాల సంపత్, కూటికంటి చిన్నమధు, గండి సతీష్, బుర్ర సందీప్, కూటికంటి కిరణ్, కార్యవర్గ సభ్యులుగా తదితరులను ఎన్నుకున్నారు.

మండల కేంద్రంలోని తాటివనంలో దాతల సహకారంతో గౌడ్ కుల దైవం శ్రీకంఠ మహేశ్వరుడు దేవాలయ నిర్మాణానికి కషి చేస్తామని,గౌడ్‌ల ఆదర్శ ప్రాయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు.

తీన్మార్ మల్లన్న టీం సభ్యుల సంబరాలు

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్ లో పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా ఆదివారం తీన్మార్ మల్లన్న టీం సభ్యుల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. తీన్మార్ మల్లన్న గెలుపును ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కారి వీరారెడ్డి, తీన్మార్ మల్లన్న టీం జిల్లా సభ్యులు తుడుం రాజేష్ మాట్లాడుతూ..మల్లన్న ఒక వ్యక్తి కాదు ఆయన ఒక శక్తి అన్నారు. నిత్యం బడుగు బలహీన వర్గాల పక్షాన కొట్లాడి వారికి తగు న్యాయం చేసేంత వరకు ఆలు పెరగని పోరాటం చేసిన ధిక్కార దిశాలి అని వారు పేర్కొన్నారు. మల్లన్న గెలుపు కోసం కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులకు, నిరుద్యోగ యువతకు, ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తమ్మిశెట్టి రాందాస్, సంకు సత్తిరెడ్డి, తగిరె వెంకటరెడ్డి, నుద్దునూరు లింగయ్య, నాగరాజు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-గార్ల

విద్య హక్కు చట్టానికి వ్యతిరేకంగా ప్రవేట్ స్కూల్‌లో విచ్చలవిడిగా అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి మునగాల మహేష్ డిమాండ్ చేశారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో ఆదివారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేయడం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాములు అమ్మడం, అడ్మిషన్ ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రయివేట్ పాఠశాల లపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని లేని యెడల విద్యార్థుల ను సమీకరించి అందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఆకాష్, చింటూ, పద్వి పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకులకు మంత్రి ఆశీర్వాదం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ పాష జన్మదినం సందర్భంగా ఖమ్మం లోని పొంగు లేటి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి యాకూబ్ పాషకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అజ్మీర అశోక్ నాయక్,మండల నాయకులు బి.బాబు లాల్,రాము తదితరులు ఉన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి అన్నారు. రెడ్డికుంట తండాకు చెందిన బానోత్ భిచ్య నాయక్ ఇటీవల మతి చెందారు. ఆదివారం తండాలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మతుడి కుటుంబ సభ్యులు భికోజీ, యాకు, వెంకటేష్ లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట హనుమండ్ల నరేందర్ రెడ్డి, కిషన్ యాదవ్, మాజీ సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, ఎంపీటీసీ బానోత్ రవీందర్ నాయక్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, బానోత్ గోపాల్, శంకర్ నాయక్, సుధాకర్, నరేందర్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

చలో కలెక్టరేట్ బైక్ ర్యాలీ....

నవతెలంగాణ-జఫర్‌గఢ్

జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం భవన నిర్మాణ కార్మికులు బైక్ ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని అన్నారు. మీసేవ సభ్యత్వం రద్దు చేయాలని, 50 సంవత్సరాల నుండి ప్రతి కార్మికులకి నెలకు రూ.5000 పెన్షన్ ఇవ్వాలని డి మాండ్ చేశారు. సాధారణ మరణంకు రూ.6లక్షలు ఇవ్వాలని, ప్రమా దవశాత్తు మరణిస్తే రూ.15లక్షలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా లేబర్ ఆఫీస్‌లో స్టాఫ్‌ను పెంచాలని అన్నారు. పనిముట్ల కొనుగోలుకు ప్రతి కార్మికుడికి రూ.10 లక్షల లోన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందని, భవన నిర్మాణ కార్మికులకు బైకులు ఇవ్వాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు నరసింహ రాములు, నాయిని రామస్వామి, సముద్రాల ఎల్లయ్య, శోభన్ బాబు, రవి, రామ్మూర్తి, అక్బర్, యాదగిరి, ఎల్లయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమం పునర్ ప్రారంభం : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కోడ్ ఉండటంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపి వే శారని, ప్రస్తుతం ఎన్నికలు పూర్తయినందున ప్రభుత్వం ఎన్నికల కోడ్ తొలగిం చడంతో నేడు(సోమవారం) ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి కార్యక్రమం (గ్రీవెన్స్ డే) నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దరఖాస్తులు అందించేందుకు ప్రజావాణి కార్యక్ర మాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.



తోటి మిత్రుడికి ఆర్థికసాయం

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండల కేంద్రంలో ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 1997-1998 పదో తరగతి తోటి మిత్రుడికి ఆర్థికసాయం అందజేశారు. వర్ధ న్నపేట మండలం రామారం గ్రామానికి చెందిన కాటబోయిన నాగేష్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను మాతోటి పదో తరగతి చదివారు. తోటి మిత్రుడి ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని తెలుసుకొని ఆదివారం అతని స్వగృహంలో మిత్రులు కలిసి రూ.21,000 ఆర్థికసాయం నగేష్‌కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో బైరి రవి, వీరబత్తిని విజయ్‌కుమార్, రోడ్డ రాజు, బజ్జూరి శ్రీధర్, యాకయ్య, రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష ప్రశాంతం... 79.77శాతం హాజరు







- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

నవతెలంగాణ-జనగామ

గ్రూప్-1 పరీక్ష జనగామ జిల్లాలో ఆదివారం ప్రశాం తంగా ముగిసింది. పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదివారం సంబంధిత అధికారులతో కలిసి సం దర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో గ్రూప్ -1 పరీక్షలు రాసేందుకు 3697మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో పురుషులు 2244 మంది, స్త్రీలు 1453 మంది ఉన్నట్టు తెలిపారు. పరీక్షకు పురుషులు 1806మంది, స్త్రీలు 1143మంది అభ్యర్థులు హాజరైనట్టు తెలిపారు. మొత్తంగా 2949 మం ది పరీక్షలు రాయగా 79.77శాతం హాజరైనట్లు అధికా రులు తెలి పారు. ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లా డుతూ... జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు త లెత్తకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని తెలిపారు. నిబంధనల మేరకు పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగలేదన్నారు. ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. కలెక్టర్ వెంట జన గామ ఆర్డీఓ కొమరయ్య, తదితరులు ఉన్నారు.



ఇక మిగిలింది పదవుల పందేరమే...

నామినేటెడ్ పదవుల కోసం నేతల తహతహ

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

వరుసగా ఆరు నెలలుగా ఎన్నికల పండుగలు ముగిశాయి. ఫలితాలు వెలుబడ్డాయి. అన్ని ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. నిన్నటితో ఎ న్నికల నియమావళి గడువు కూడా ముగిసింది. ఇ క మిగిలింది నామినేటెడ్ పదవుల పందేరమే. ఆ పదవుల కోసం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు సహకాలాడుతున్నారు. దశా బ్ద కాలానికి పైగా వారంతా పదవులకు దూరంగా ఉన్నారు. పది సంవత్సరాలుగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, కష్ట నష్టాలను అనుభవించి పార్టీని గట్టెక్కించారు. పార్టీ స్థానిక నాయకత్వంతో పాటు రాష్ట్ర అధిష్టానం కూడా పార్టీ శ్రేణుల త్యాగాలను గుర్తించాల్సిన సమయం వచ్చింది.

గత డిసెంబర్ నుండి ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లో జనగామ జిల్లాలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూనే వస్తున్నారు. ఒక్క శాసనసభ ఎ న్నికల్లో మాత్రం జనగామ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలు పొం దారు. అప్పటి శాసనసభ ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలు పొందిన కడియం శ్రీహరి ఆ తర్వాత జరిగిన రాజ కీయ పరి ణామాలతో కాంగ్రెస్ పార్టీలో కుటుంబ సభ్యులతో సహా చేరిపోయిన విషయం తెలిసిందే. అంతేకా కుండా ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో తన కూతురు డాక్టర్ కడియం కావ్యను వరంగల్ లోక్ సభ స్థానం నుండి గెలిపించుకున్నారు. పాల కుర్తి నియోజకవర్గం నుండి చిన్న వయసులో యశస్వి నిరెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికైన విషయం తెలి సిందే. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే సీనియర్ శాస నసభ్యులుగా, సిట్టింగ్ మంత్రిగా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడిం చి ఆమె రాష్ట్రస్థాయిలోనే సంచలనం రేకెత్తిం చారు. జన గామ జిల్లాకు సంబంధించిన అంత వరకు శాసన సభ్యులుగా ఎన్నికైన నేతలు మినహా మిగతా వా రికి ఎవరికి కూడా ఇప్పటివరకు ఎలాం టి పద వులు లభించలేదు. కాంగ్రెస్ పార్టీలో పూర్వ కాలం నుండి ఉన్న నాయకులు, కార్యకర్తలతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో జరిగిన పరిణామాలతో వలస వచ్చిన వారు కూడా భారీ సంఖ్యలోనే ఉ న్నారు. పీసీసీ సభ్యులుగా పనిచేస్తున్న వారు కూ డా ఉ న్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి పూ ర్వం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ 2014 తర్వా త బీఆర్ఎస్‌లో చేరిన వారంతా తిరిగి ఇంటి ము ఖం పట్టారు. వారందరికీ సముచిత స్థానం కల్పిం చా ల్సిన బాధ్యత అధిష్టానం పైనే ఉంది. పాత, కొత్త వారందరినీ సమన్వయం చేస్తూ సంతప్తి ప ర్చాల్సిన బాధ్యత స్థానిక నాయకత్వంపై ఉంది.

జనగామ జిల్లాలోని మూడు నియోజక వర్గాలు ఒక్కో నియోజకవర్గం రెండు మూడు జిల్లా ల్లో విస్తరించి ఉంది. ఇతర జిల్లాల్లో ... జనగామ నియోజకవర్గ జనగామ జిల్లాతో పాటు సిద్దిపేట సిద్దిపేట జిల్లాలో కూడా విస్తరించి ఉంది. నియో జకవర్గంలోని చేర్యాల, మద్దూరు మండలాలతో



పాటు కొత్తగా ఆవిర్భవించిన కొము రవెల్లి, ధూ ల్మిట్ట మండలాలు సిద్ధిపేట జిల్లాలో ఉ న్నాయి. కొ త్తగా జిల్లాలో ఏర్పడుతున్న సమ యంలో అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధినేతలు బలవం తంగా చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట లాక్కున్నారని విమర్శలు ఉన్నాయి. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం కూడా జనగామ జిల్లాతో పాటు హనుమకొండ జిల్లాలో, పాలకుర్తి నియోజకవర్గం జనగామ జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలో విస్తరించి ఉంది. పాలకుర్తి నియోజకవ ర్గంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలా లు మాత్రమే జనగామ జిల్లాలో ఉండగా మిగతా ప్రాంతమంతా మహబూబాబాద్ జిల్లాలో విస్తరిం చింది. ఆయా ప్రాంతాల్లో పాత, కొత్త నేతలంతా నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న వారే. నామినే టెడ్ పదవుల పంపకం అనేది అధిష్టానానికి, స్థాని క నాయక త్వానికి కత్తి మీద సాము లాంటిదే. ఎ వరెవరిని ఏఏ పదవులు వరిస్తాయో, ఏ విధంగా అధిష్టానం పదవులను పంపకం చేస్తుందో అని స్థానిక పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ సస్పెండ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు బంద్రు శ్రీకాంత్‌ను సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తలెఇపారు. కొన్ని రోజు లుగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని, పార్టీ నిబంధనలకు విరు ద్ధంగా పని చేయొద్దని పలు మార్లు హెచ్చరించినా శ్రీకాంత్ తీనే మార లేదని అన్నారు. దీంతో మండల కమిటీ అనుమతి, సీనియర్ నాయకుల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీ, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌ను సస్పెండ్ చేశామని చె ప్పారు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పని చేసే వారి పట్ల పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - డెస్క్

నర్మెట మండల కేంద్రంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో చిర్రా మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 1998-1999 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యులు సుదర్శన్‌రావు, రామచంద్రరావు, మల్లాడి ఉపేందర్ రెడ్డి, ఎండి ఖలీల్ హైమద్, విద్యార్థులు భానోత్ శ్రీనివాస్, ప్రజ్ఞాపురం రమేష్, గుర్రాల కరుణాకర్,రాజేంద్రప్రసాద్,ఆనందస్ రవి, గంగం సంతోష్, ప్రజ్ఞాపురం మల్లేష్, రాజయ్య, కష్ణ, రాజు, తిరుపతి, ఉస్మాన్, ప్రతిభ స్వప్న, శ్రీలత, చంద్ర కళ,పద్మ, సింధుజ, కొమురెల్లి, నాగేష్, రామకృష్ణ, రాజమణి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్‌బాబు నిరంతరం కృషి

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర అభివృద్ధి కోసం ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నాడని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట రాజబాబు, అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోనే ఒక మంత్రి 18 గంటలకు పైగా రాష్ట్రం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపించే ఒకే ఒక్క నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబు అని కొనియాడారు. గడచిన ఆరునెలల నుండి వివిధ దేశాల్లో పర్యటిస్తూ రాష్ట్రానికి మునుపెన్నడూ లేని విధంగా పెట్టుబడుల వరదను పారిస్తున్నాడని అన్నారు. దావోస్ నుండి రూ.40,000 కోట్లకు పైగా పెట్టు బడులు తీసుకొచ్చి మార్క్ చూపంచాడని అన్నారు. అలాగే సచివాలయంలో ఆయన బాధ్యతలను నిర్వర్తిస్తూనే మరోవైపు అసెంబ్లీ వ్యవహారాలు చూస్తూ అతని నియోజక వర్గ ప్రజల కోసం అందుబాటులో ఉండటం గొప్ప విషయం అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో ఇన్‌చార్జిగా తన చరిష్మాతో పెద్ద పల్లి పార్లమెంటు స్థానాన్ని గెలిపించుకోవడమే గాక 53 వేల మెజారిటీని కేవలం మంథనిని నుండే అందించాడన్నారు. ఎన్నికల అనంతరం అమెరికా కు వెళ్ళి కోకాకోలా కంపెనీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా చేసి సఫలీకృతులయ్యాడయ్యాడని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మరిన్ని ఉన్నత పదవులు పొంది అనేక సేవలు అందించాలని ఆకాంక్షించారు.

నేటి నుంచి సునీత ఫిల్లింగ్ స్టేషన్‌లో సీఎన్‌జీ సేవలు : నిర్వాహకులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లోని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్‌లో నేటి(సోమవారం) నుండి అధికారికంగా కార్లు, ఆటోల సౌకర్యార్థం సీఎన్‌జి గ్యాస్ సేవలు ప్రారంభం కానున్నాయి. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి రానున్నాయి. గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేది. జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్‌ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించనున్నారు. దీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వా హకులు లక్కం ప్రభాకర్ తెలిపారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సోమవారం నుండి సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ప్రతిరోజు కరెంటు 'కూతలే' ?

- పరేషాన్‌లో ప్రజలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో కరెంటు కోతలతో ప్రజ లు నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్‌శాఖ అ ధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రతిరోజు మరమ్మతుల పేరుతో ఇష్టానుసారంగా కరెంటు కోతలు విధించ డంతో మండల ప్రజలు పరేషాన్ అవుతున్నారు. ప్రతి రోజు రెండు నుండి మూడు గంటల వరకు కరెంటు కోతలు విధిస్తున్నారు. రోజు ఏదో ఒక గ్రామంలో మ రమ్మతులు చేపడుతున్నట్లు చెప్పి కరెంటు కోతలను విధిస్తున్నారు. ఒకపక్క ఎండల తీవ్రత మరోపక్క వర్షం, వేడి తీవ్రతతో ప్రజలు నానా తంటాలు పడు తున్నారు. మండలంలో కరెంటు ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో ఎవరికి తెలియని పరిస్థితి దాపు రించింది. విద్యుత్ కోతలతో పాటు ఎప్పుడు పడితే అప్పుడు ఎల్సీలు తీసుకొని విద్యుతుకు గంటలకొద్ది అంతరాయం కలిగిస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి.

ఎమ్మెల్యే జీఎస్సార్ చెప్పినా... !

విద్యుత్ కోతలు పెడితే కఠిన చర్యలు తీసు కుంటానని స్వయంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులను హెచ్చరించినా అధికారుల తీరు మారట్లేదని మండల ప్రజలు ఆరోపి స్తున్నారు. 20 రోజుల క్రితం గణపురం సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే సందర్శించి రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యుత్ కోతలు ఎట్టి పరిస్థితుల్లో చేపట్టవద్దని కరెంటు లేనట్లు తెలిస్తే సస్పెండ్ చేస్తానని హెచ్చరిం చారు. 24 గంటల కరెంటు రైతులకు ప్రజలకు అందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో కరెంటు కోతలు విధించమని ఎవరైనా చెప్పారా అని అధికా రులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ కోతలు లేవని 24 గంటలు కరెంటు ఇస్తామని చెప్పిన అధికారులు ప్రతిరోజు కరెంటు కోతలు విధిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే జీఎస్సార్ స్పందించి మరోసారి విద్యుత్తు అధికారులతో చర్చలు జరిపి, విద్యుత్ కోతలను నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.


(ఫైల్)

సందబాబు ఆశయాల కోసం పని చేస్తాం

- సంద బాబు యాది సభలో వక్తలు

నవతెలంగాణ - ములుగు

సంద బాబు ఆశయాలను, ఆయన లక్ష్యాలను కొనసాగించాలని మహర్షి విద్యాసంస్థల అధినేత తుమ్మ పిచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని రిటైర్డ్ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో సామాజిక సేవకులు, రచయిత, జర్నలిస్ట్ సంద బాబు యాది సభ ఆత్మీయ బంధుమిత్రుల ఆధ్వర్యంలో కన్వీనర్, కళాకారులు రేలా విజయ్ అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు. సంద బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పలువురు వక్తలు హాజరై మాట్లాడారు.

సంద బాబు భౌతికంగా దూరం అయినా ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. నీతి నిజాయితీతో కలం గళంతో ఎన్నో సమస్యల పరి ష్కారం కోసం కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ సంద బాబు ఆశయలతో ముందుకు సాగాలని అన్నా రు. ఈ సందర్భంగా సంద బాబు తండ్రి రాజీరును యాది సభ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం



యాది సభ నిర్వహించేందుకు ముందు కొచ్చిన సోషల్ వర్కర్ గుండెబోయిన రవి గౌడ్, నద్దునూరి సుదర్శన్, కవిగాయకుడు రేలా విజయ్, రచయిత శ్రీనివాస్, రాయబారపు రమేష్‌ను అభినం దిచారు. కాగా కవులు, కళాకారుల పాటలతో సభ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మంలో దుర్గం సూరయ్య, ఎన్ హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య, సోషల్ వర్కర్ పింగిలి నాగరాజు, కాసుల రవి కుమార్, గడ్డం లక్ష్మయ్య, పోరిక శ్యామల్, నద్దునూరి లక్ష్మణ్ జేఏసీ నాయకులు ముంజాల బిక్షపతి గౌడ్, పిల్లల మర్రి శివ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, గుండమీది వెంకటేశ్వర్లు, యాట విజయ, సంద బాబు కుటుంబ సభ్యులు సంద రమేష్, సంద సదానందం, చంద్రమౌళి, వజ్ర, రజిత, మమత తోపాటు సుమారు 40 మంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన బాధిత కుటుం బాలను ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయ ణరావు ఆదివారం వ రామర్శించారు. ఇస్సిపేట గ్రామానికి చెందిన యార రాజిరెడ్డి, ఆనందపు లచ్చుమ్మ, రంగా పురం గ్రామానికి చెందిన ఇంజపల్లి శ్రీనివాస్, కొడారి ఐలమ్మ, ఆకుతోట సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, జిల్లా నాయకులు పోలునేని లింగారావు, తక్కళ్ళపల్లి రాజు, ఎండీ రఫీ, పరుషరాములు, ముకుందరెడ్డి, అన్నారెడ్డి, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని ముకునూర్ గ్రామంలో తేలు కాటుతో పోడెం నాని ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం పలువురు బీఆర్ఎస నాయకులు కలిసి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలం సత్యం, మాజీ ఉపసర్పంచ్ పొడేం సుధాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేందర్, ఎట్టి వినోద్, అట్టం నగేశ్, లాలుసింగ్, సిడం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మంచిర్యాల జిల్లా చెన్నూర్‌కు చెందిన గొడిశేల గౌరారెడ్డి కాశీలో ఇటీవల మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జయశంకర్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాశ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె సమ్మి రెడ్డి కాటారం మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మహాదేవపూర్ మండల నాయకులు పోటు మల్లా రెడ్డి, మహాదేవపూర్ మాజీ ఎంపీపీ కుంభం బాపు రెడ్డి, అన్నారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1983-84 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 40 ఏండ్ల తరువాత పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాలతో పదవతరగతి చదివిన పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వి. మహేష్, వడ్లమూడి దుర్గా ప్రసాద్, జి. రాఘవేంద్ర రావు, షేక్ బుడాన్, లక్ష్మీనారాయణ, గట్టు భాస్కర్, గోరంట్ల రామారావు, దయాకర్, ఎం. సుందర్ కుమార్, నీరజ, భారతి, ఉషారాణి, శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి స్వాభిమాన పోరాట యోధుడు బిర్స ముండా

నవతెలంగాణ మహబూబాబాద్



ఆదివాసి స్వాభిమాన పోరాట యోధుడు గిరిజన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లో బిర్సా ముండా 124 వర్ధంతి నీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతితో పాటు తెలంగాణ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ జోగు రామ్‌నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా నాయకులు బానోత్ వీరు నాయక్ మాలోత్ శివ నాయక్ గూగులోత్ కిషన్ నాయక్, చాగంటి ప్రభాకర్, బోడ రాంజీ నాయక్, బానోత్ శ్రీనివాస్ నాయక్, మద్దెల వీరస్వామి, దాసరి మహేందర్, కదరి శ్రీనివాస్, గోడ వినోద్ కుమార్, గిరిజన రిజర్వేషన్ సాధన సమితి నాయకులు రవికుమార్ పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యుత్ శాఖ గూడూరు సబ్ డివిజనల్ అధికారి కె కవిత

నవతెలంగాణ-గూడూరు

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు సబ్ డివిజనల్ విద్యుత్ శాఖ అధికారి కే కవిత అన్నారు. వర్షాకాలంలో సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా ప్రమాదాలు జరిగినట్లయితే తక్షణమే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. గూడూరు సబ్ డివిజన్ పరిధిలో గూడూరు, కొత్తగూడ, గంగారం ఏజెన్సీ మండలాలలో విద్యుత్ సేవలు అందిస్తున్నామని, డివిజన్‌లో కొత్తగూడలో 3సబ్ స్టేషన్లు , గంగారంలో 1 సబ్ స్టేషన్, గూడూరు మండలంలో 7సబ్ స్టేషన్లు ఉండగా మొత్తం 3500 ట్రాన్స్ఫార్మలతో విద్యుత్తు సేవలు అందిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాలతో గాలి దుమారాలలో విద్యుత్తు స్తంభాలు కూలడం, వైర్లు తెగిపోవడం జరుగుతుందని రైతులు గమనించాలని, అలాంటి సమయాలలో వ్యవసాయ మోటార్ల వద్దకు వెళ్లే రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎక్కడైనా వైర్లు తెగినట్లు అయినా స్తంభాలు కూలినట్టైనా వెంటనే సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బందికి అధికారులకు సమాచారం అందించాలని రైతులను కోరారు.



వర్షాకాలంలో రైతులు విద్యుత్తు బోర్ మోటార్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. స్వయంగా విద్యుత్తు మోటర్లను మరమ్మతు చేయవద్దని, రాత్రికి వేళల్లో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు తప్పనిసరిగా విద్యుత్ శాఖ సూచనలను పాటించాలని కోరారు. వర్షాకాలంలో ఎద్దులు, బర్రెలు, ఆవులకు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. వ్యవసాయ బావుల కరెంటు మోటార్లకు, గృహాలకు నాణ్యమైన వైర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో స్తంభాల వద్ద వర్షపు నీరు నిలిచినట్లయితే స్తంభాలను ముట్టుకోవద్దని, ఎక్కడైనా ప్రమాదాలు జరిగినట్లయితే తక్షణమే సమాచారం అందించాలని కోరారు.



వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జలగం శేఖర్

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 25శాతం రిజర్వేషన్ కల్పించి ఫ్రీ ఎడ్యుకేషన్ అందించాలని ఎలక్ట్రానిక్ మీడియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జలగం శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జర్నలిస్టు సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా కలం కార్మికుల జీవితాలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పుకుంటున్న వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వాలు ఇప్పటి వరకు చేయూతనందించకపోవడం బాధాకరమన్నారు. వర్కింగ్ జర్నలిస్టులుగా వివిధ పత్రికల్లో, వివిధ ఛానల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చేయూతనందించాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబాల స్థితిగతులను గుర్తించి ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని, నిరంతరం వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న వారిని గుర్తించి అక్రిడేషన్ కార్డులను ప్రభుత్వం సకాలంలో అందించాలని కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చదువుకునే విధంగా అవకాశం కల్పించేలా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీఈవోలకు విద్యాశాఖ నుండి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు వార్త ప్రభ తెలుగు దినపత్రిక మహబూబాబాద్ జిల్లా స్టాపర్ పంతం సురేందర్, వెల్తూరి పూర్ణ రామచందర్, రాయిశెట్టి ఉపేందర్ ఎండి అమీర్, పెందోట కిషన్, వేల్పుల మహేష్, నాల్లం శ్రీనివాస్, బందు మహేందర్, కొండ్లె ఉమేష్, అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీపీ గండి బాబు ఆత్మహత్య

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గండి బాబు (65) పశువుల పాకలో ఉరే సుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జరి గింది. మరిపెడ ఎస్సై తెహర బాబా తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లంపేట గ్రామానికి చెందిన గండి బాబు ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ వెళ్లి వచ్చాక విపరీతమైన కడుపులో నొప్పి రావడంతో తన బాధను ఎవరికి చెప్పుకోలేక తెల్లవారుజామున 5గంటలకు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. మతునికి భార్య ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు చిన్న ఫిర్యాదుతో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

గండి బాబు మతికి పలువురు సంతాపం..

మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గండి బాబు 1996 నుండి 2001 వరకు టీడీపీ తరపున ఎంపీ పీగా పనిచేశారు. ఆయన మరణ వార్త తెలిసి మాజీ ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు, గ్రామస్తులు ది గ్ర్బాంతికి గురయ్యారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, టి యు డబ్ల్యూ జే (ఐజే యు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తాళ్ల పెల్లి రాణి శ్రీనివాస్, ఎంపీటీసీ తాళ్ల పెల్లి రఘు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య. సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు కొండం దశరథ, గండి వీరభద్రం, గండి పుల్లయ్య, గండి మహేష్, మేంచ్చు అశోక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు గండి బాబు పారుద్దేహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష టీజీపీఎస్సీ నిబంధనను అనుసరించి ప్రశాంతంగా నిర్వహించినట్టు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 12 సెంటర్లలలో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా జరిగిందని, బయోమెట్రిక్ అటెండెన్స్ కూడా ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా హాజరైన ప్రతి అభ్యర్థి అటెండెన్స్ బయిమెట్రిక్ ద్వారా తీసుకున్నట్టు తెలిపారు. గ్రూప్1 ప్రిలిమ్స్ నిర్వహణలో మొత్తం అభ్యర్థులు 4412 గాను 3377మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు. టీజీపీఎస్ నిబంధన మేరకు గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.



తొర్రూరు : తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మొత్తం ఐదు సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేశారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి

బడిబాట కార్యక్రమాన్ని సందర్శించిన డీఈఓ పి రామారావు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని డిఈవో పి రామారావు అన్నారు. ఆదివారం కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన బడిబాట కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, తల్లిదండ్రులు, పిల్లలు, ఉపాధ్యాయ బందం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖలో ఏసీఎఫ్‌గా పని చేస్తున్న గ్రామానికి చెందిన ఏసల్ల అప్పయ్య ప్రభుత్వ పాఠశాలలనుద్దేశించి మాట్లాడారు. అనంతరం, పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మహబూబాబాద్ డీఈఓ రామారావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్పించడంతో పాటు వారి ఫలితాలను కూడా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు భవిష్యత్తులో బాగా రాణిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం విజయ



సుశీల, గ్రామ సమైక్య వీఓఏ సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు నూకల వెంకన్న, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ తమ్మడబోయిన కోమల సింగారపు అరుణ, పబ్బతి నారాయణమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, రవీందర్, కోటేశ్వర్లు, ఏకాంబరం, సంపత్‌రెడ్డి, కష్ణమోహన్, మహమ్మద్ అలీ, కొప్పుల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు ఫీజుల దోపిడీని అరికట్టాలి

గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు సూర్య ప్రకాష్

నవతెలంగాణ-తొర్రూరు

నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, అదేవిధంగా ఫీజులో నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గూగులోత్ సూర్య ప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఎండీ అమీర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గూగులోతు సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడారు. తొర్రూరులో అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులు హద్దు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి



ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25శాతం ఉచితంగా విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, షఉలు, బెల్టులు అమ్ముతూ వ్యాపారం చేస్తున్నారని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు జ్యోతి బాస్ ,గుండ్ల రాకేష్, ద్రావిడ్, చరణ్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది వేతనాలు చెల్లించాలని 15న డీపీఓ కార్యాలయ ఎదుట ధర్నా

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

కొన్ని నెలలుగా గ్రామపంచాయితీ సిబ్బందికి వేతనాలు అందకపోవడంతో వారు ఆర్థికపరంగా అనేక అవస్థలు పడుతున్నారని, తక్షణమే పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తేదీన డీపీఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవనంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారపు సుధాకర్ అధ్యక్షతన గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి మాట్లాడారు. జిల్లాలో అనేక గ్రామపంచాయితీలల్లో 11నెలలుగా వేతనాలు అందని పరిస్థితి ఉందని, దీని వల్ల కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం,



అధికారులు వెంటనే స్పందించి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల 15వ తేదీన ధర్నా నిర్వహిస్తామని, పంచాయితీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు మొయినుద్దీన్, లతీఫ్, వెంకన్న, యాకయ్య, జాన్ మియా, చంద్రకళ, ఎల్లమ్మ, సురేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు రిజర్వేషన్ తగ్గిస్తే ఉద్యమమే

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన జనాభా ప్రతిపదికన గిరిజనులకు పదిశాతం ఉండాల్సిందేనని, రిజర్వేషన్ తగ్గిస్తే ఉద్యోమాలను తీవ్రతరం చేస్తామని గిరిజన సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్‌హాల్‌లో గిరిజన రిజర్వేషన్ సమితి(జీఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుడు గుగులోతు రవినాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఐక్యరాజ్యసమితి సభ్యులు జోగు రాంనాయక్ హాజరై మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ శాసనం ద్వారా జీవో నెంబర్ 33 ద్వారా ఇచ్చిన ఎస్టీరిజర్వేషన్ 10 శాతం ఉండాల్సిందేనని, రిజర్వేషన్ శాతం తగ్గించాలని గిరిజనులకు అన్యాయం చెయ్యాలని చేసే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. హైకోర్టులో గిరిజన వ్యతిరేకులు వేసిన పిల్‌కు వ్యతిరేకంగా పోరాడాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలు



తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతిబాయి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బానోతు రవికుమార్ నాయక్,ఏబీఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్షి నాయక్, గిరిజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిసాన్ నాయక్, ఎన్‌టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామన్న నాయక్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరగని పోరాటాలు

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కొరవి సుధాకరాచారి

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి అన్నారు. ఎస్టీయు 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం తొర్రూరు పట్టణంలోనిప్రాథమిక పాఠశాలలో ఎస్టియు జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎస్టీయూలోని సీనియర్ కార్యకర్త చంద్ర ప్రకాష్‌ను శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ఉద్యోగులకు 317 జీవోతో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు



చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టియు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్, గుంటుక యాకయ్య, హరికష్ణ చారి, కొరవి హైమావతి, శారదా దేవి, సోమేశ్వర్, ఎస్టియు ప్రతినిధులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

ప్రాంతీయ సమన్వయ అధికారిని ఏవి రాజ్యలక్ష్మి

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం (బాలికల)లో 2024- 25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారిని ఏవి రాజ్యలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటో తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు ఆరేండ్ల వయసు కలిగిన బాలికలు అర్హులని తెలిపారు. ఒకటో తరగతిలో 30 సీట్లు, 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బ్యాక్లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గురుకులం ఉన్న మరిపెడ మండలానికి చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ లోపు ఆసక్తి కలిగిన వారు నేరుగా మినీ గురుకులానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఇన్చార్జి హెచ్ఎం సెల్ నెంబర్ 9381153893 సంప్రదించాలని కోరారు.



ఆదివాసీ కుటుంబానికి 'నేత్ర యూత్' చేయూత

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ కుటుంబానికి నేత్ర యూత్ ఆధ్వర్యంలో చేయూత అందించారు. పొడుగు సోమక్క అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చులకయ్యే మొత్తాన్ని భరించేందుకు యూత్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా స్వయంగా యూత్ ఆర్థిక సాయం అందిస్తూనే పలువురి దాతల సహకారం కూడా తీసుకొని సోమక్కకు బాసటగా నిలిచారు. వైద్య ఖర్చుల మొత్తం రూ.25వేలను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో ఏ పేద కుటుంబానికి ఆపద వచ్చినా.. తాము ఆదుకోవడానికి ముందుంటామన్నారు. పేద పిల్లల చదువుల కోసం కూడా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేత్ర యూత్ సభ్యులు బుడిగ సతీష్, భూపతి శ్రీను, మేరెడ్డి సుమన్, బొల్లి సారయ్య, దోసపాటి మహేష్, కారింగుల శ్రీను, దొణికెల నరేష్, పొదకంటి కార్తీక్, క్రాంతి, ముల్కపురి సురేష్, పూనెం లోకేష్, ఈసం గణేష్, కొయ్యటి అనిల్, ముయబోయిన ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన ఉండాలి

బాలవికాస ప్రతినిధి దవారి వసంత

నవతెలంగాణ-మరిపెడ

వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని బాలవికాస ప్రతినిధి దవారి వసంత అన్నారు. అమెజాన్ వారి ఆర్థిక సహాయంతో బాల వికాస ఆధ్వర్యంలో రుతుస్రావం పై మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక బాలవికాస కార్యాలయంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దావారి వసంత మాట్లాడుతూ బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో మహిళలు నెలసరి సమయంలో మెనుస్ట్రువల్ కప్‌లను ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడు పోవాలని. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతు మహిళలు నెలసరి సమయంలో పాడ్స్ ను ఉపయోగించడం వల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాన్సర్‌తో పాటు వాతావరణం కాల్యుష్యం ఏర్పడుతుందన్నారు. వాతావరణం సైతం మనం కాపాడుకోవాలని సూచించారు. మహిళలకు, మెన్స్వల్ కప్‌లను ఉపయోగించడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని,అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. 120 మందికి మెన్స్ వెల్ కప్ లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



గౌడ్‌ల రాజ్యాధికారం కోసం పోరాడాలి

కౌండిన్య గౌడ సంఘం మండల అధ్యక్షులు చిర్ర యాకాంతంగౌడ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గౌడ కమ్యూనిటీ అన్ని రంగాలలో ఎదగాలని, జనాభా దామాషాను అనుసరించి రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడాలని సర్వాయి పాపన్న స్ఫూర్తితో రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఆ దిశగా ముందుకు వెళ్లాలని కౌండిన్య గౌడ సంఘం మండల అధ్యక్షులు చిర్ర యాకాంతంగౌడ్ కోరారు. ఆదివారం కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం, 17వ సర్వసభ్య సమావేశం సంఘం సొంత భవనం అమీనాపురంలో అధ్యక్షులు చిర్ర యాకాంతంగౌడ్ అధ్యక్షతన నిర్వహించగా అధ్యక్షులు చిర్ర యాకాంతంగౌడ్ హాజరై మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి చీకటి వెంకట్రాం, నరసయ్యగౌడ్ ఈ సంవత్సరానికి సంబంధించి ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. కోశాధికారి ఊటుకూరి అశోక్‌గౌడ్ ఈ సంవత్సరానికి సంబంధించి ఆదాయ వ్యయములకు సంబంధించి నివేదికను ప్రవేశపెట్టారు. సభ్యులందరూపై నివేదికలపై చర్చలో పాల్గొని ఏకగ్రీవంగా ఆమో దించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు తండ వెంకన్న గౌడ్, సహాయ కార్యదర్శులు సామకూరి నరసయ్య గౌడ్, బొగ్గుల నాగయ్య గౌడ్, ముఖ్య సలహాదారులు చింతనూరు వెంకన్న గౌడ్ చీకటి వేలాద్రి గౌడ్, మోడెం రవీందర్‌గౌడ్, రావుల మల్లేశంగౌడ్, వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్య పరిష్కరానికి కృషి

నవతెలంగాణ-గార్ల

గార్ల పట్టణంలో ఇక ముందు లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండ నాలుగు 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ మహేంద్రబాబు అన్నారు. పట్టణంలో లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుందని పట్టణ ప్రజలు విజ్ఞప్తుల మేరకు ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రక్కన 100 కె.వి ట్రాన్స్ ఫార్మర్ ను, శివాలయం, వాటర్ ట్యాంక్ బజార్,అంబేద్కర్ కాలనీలలో మిగిలిన వాటిని విద్యుత్ సిబ్బందితో కలిసి ట్రాన్స్ ఫార్మర్స్ లను అమర్చినట్లు ఏఈ తెలిపారు. పట్టణంలో లో ఓల్టేజ్ సమస్య పరిష్కరానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ సాంబమూర్తి, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి దాత ఈసం రామ్ కిషోర్‌కుమార్ దొర రూ.15,016, ద్వితీయ బహుమతి దాత ఫ్రెష్ స్ట్రాజ్ అండ్ ఐటీ రాయల్స్ వారు రూ.8016 అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గండు నరేష్, దిడ్డి రంజిత్, డి మధు, రాకేష్, రంజిత్, శశి కుమార్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, మాజీ ఎంపిటిసి దానక నరసింహారావు, తా డ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, పాలకుర్తి మధు, ఈసం రామ్ కిషోర్ దొర, మోకాళ్ళ స్వామి, కార్తీక్, శశి వరుణ్ ,రంజిత్, ముజాహిద్ క్రీడా కారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంటెక్ విద్యార్థినికి ఆర్థిక సాయం

తాడ్వాయి పోలీసుల ఉదారత



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని సంకే పల్లవి ఐఐటీ బొంబాయి ఎంటెక్ ఇన్ టెక్నాలజీ అండ్ డెవలప్మెంట్, గేట్ ఓవరాల్ ర్యాంక్ 104 సాధించి సీటు సంపాదించింది. ఆమె పేద విద్యార్థి కావడంతో సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న స్థానిక పోలీసులు ఏఎస్ఐ చింత నారాయణ, మిగతా పోలీసులు కలిసి స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాకూడదని తెలిపారు. చదువుకోలేనని నిస్సహాయతలో ఉన్న తనకు ఆర్థిక సహాయం చేసిన తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, ఏఎస్సై నారాయణ, పోలీసులకు విద్యార్థిని పల్లవి కృతజ్ఞతలు తెలిపారు.

తోటి మిత్రురాలికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

పదవ తరగతి స్నేహితురాలికి తోటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009-10 బ్యాచ్ స్నేహితురాలు చిట్యాల మండలం గిద్దేముత్తారం గ్రామానికి చెందిన కనకం కళ్యాణి నాన్న కనకం ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని పూర్వ స్నేహితులు పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేశారు. తమ స్నేహితురాలి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మాసు రమేష్, పుల్ల సందీప్, కట్కూరి రాజేందర్, గిన్నారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని రొంటాల భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం రావన్ సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో పరామర్శించి రూ.2,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి పారనందుల రమేష్, కోశాధికారి గజ్జల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి మైస విరాజ్, యూత్ సభ్యులు మైస జగదీష్ కోడెపాక, సురేష్ మైస, రాజశేఖర్ రొంటాల, ప్రశాంత్, కొలెపాక, అంజిత్ దార్విన్, మైస హరిప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రొంటాల సదానందం, కుర్రి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన యూట్యూబ్ జర్నలిస్ట్ మరుపట్ల కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం 1990-1991 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. జెడ్పిహెచ్ఎస్ ఘనపూర్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు కుమార్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ భాస్కర్, బండి శ్రీనివాస్, గట్ల నరసింహారెడ్డి, ఆకుల సాంబయ్య, గన్నారపు రమేష్, ఆకుల సులోచన, మంత్రి శ్రీనివాస్, మామిడి శెట్టి నరేందర్, కాసిడి రవీందర్‌రెడ్డి, లాదెల్ల కిష్టు, బండి సదయ్య, పెద్ది దామోదర్‌రెడ్డి, కందుకూరి బ్రహ్మాచారి. తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం పలుగుల గ్రామానికి చెందిన బర్ల మంగ ఇటీవల అకాల మృతిచెందారు. ఆదివారం బాధిత కుటుంబాన్ని కుంట్లం పలుగుల యూత్ సభ్యులు పరామర్శించి రూ.16500 ఆర్థిక సహాయం చేయడం అందజేశారు.



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన

హామీలు అన్నీ నెరవేర్చాలి'

టీయూఎఫ్ రాష్ట్ర నాయకులు ఆయూబొద్దీన్

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ ఉద్యమకారులహామీలన్నీ నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల టీయూఎఫ్ మండలశాఖ సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉద్యమకారులతో కలిసి టీయూఎఫ్ రాష్ట్ర నాయకులు ఆయూబొద్దీన్ మాట్లాడారు. ఉద్యమకారులను అన్నివిధాల ఆదుకోవాలని ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉద్యకారులకు ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలం జార్ఖండ్ రాష్ట్రంలో మాదిరిగా ఉద్యమకారులకు ప్రతినెలా ఫించన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఉద్యమకారులను గుర్తించి కమిటీ ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, తెలంగాణ ఉద్య మకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు. ఉచిత బస్‌పాస్, హెల్త్ కార్డులు కూడా అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, సహాయ కార్యదర్శి ఆన్కారి ప్రభాకర్, జాగృతి మహేష్, ఠాకూర్ రమేశ్ సింగ్, మేసినేని వేంకటేశ్వర్‌రావు, మెసినేని దేవేందర్, పిడుగు సమ్మయ్య, యండీ అక్రమొద్దీన్ ఖాన్, రహిమతుల్లాఖాన్, నలబూగ ధర్మయ్య, జాడి గట్టయ్య, కూరతోట శ్రీహరి, కోల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో జాప్యం పట్ల రైతుల నిరసన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుందామని ధాన్యం పోస్తే 45 రోజులు గడిచినా ధాన్యం తూకం వేయడం లేదని, లారీలు రావడం లేదని, రైస్ మిల్లులు అలర్ట్‌మేంట్ చేయలేదని నిర్వాహకులు కుంటి సాకులు చెపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో విసిగెత్తిన జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని ఎడ్లపల్లి కొనుగోలు కేంద్రంలో ఆదివారం నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ఆలస్యం వల్ల తమ బతుకులు కల్లాల్లోనే తెల్లారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచర్ల పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో పోటాపోటీగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారే తప్ప ధాన్యం కొనుగోలులో అడుగు ముందుకు వేయట్లేదని అన్నారు. దీంతో నెల రోజులకు పైగా కల్లాలోనే పడిగాపులు కాశామని అన్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యం మొలకెత్తుతున్నాయన్నారు. తేమ శాతం వచ్చిన కొనడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని వాపోయారు. ఇదే అదనుగా దళారులు ఒక్కో రైతుకు ఒక్కో రేటు కేటాయించి క్వింటాల్‌కు రూ.1800 నుంచి 1900 వరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2,183 కంటే తక్కువ ధరకు అమ్ముకోవడంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు చెప్పిన మాటలకు పొంతన లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. మొలకెత్తిన సరే చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వ మద్ద ధరకే కొంటామని హామీలు గుప్పిస్తున్నారే తప్ప ఆచరించడం లేదని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ధాన్యం కొనుగోలు



చేయాలని డిమాండ్ చేశారు.

గ్రూపు-1 పరీక్ష ప్రశాంతం... జిల్లాలో74.47 శాతం నమోదు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఆదివారం జరిగిన గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో 74.47 శాతం జరిగినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 3331 మంది హాజరయ్యారని, 1142 మంది గైర్హాజరయ్యారు. స్ట్రాంగ్ రూమ్ నుండి కట్టుదిట్టమైన పోలీస్ భద్రత నడుమ ఆయా రూట్లు వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు సకాలంలో తరలించామని అన్నారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగగా, పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు, ఇతర మెటీరియల్‌ను నిబంధనలకు అనుగుణంగా సీల్ వేసి, పోలిస్ భద్రత, పటిష్ట ఎస్కార్ట్‌తో తిరిగి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించామన్నారు. జిల్లా యంత్రాంగం పరీక్ష నిర్వహణకు విస్తృస్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రిలిమ్స్ పరీక్ష ముగిసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ

గణపురం : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా జరుగుతున్న పరీక్ష గణపురం మండలంలోని ఐదు సెంటర్లలో ప్రశాంతంగా జరిగింది. జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతి లేకపోవడంతో కలెక్టర్ సెల్ ఫోన్‌ను తన వాహనంలో ఉంచి కేంద్రంలోకి వెళ్లారు. గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థులు, సిబ్బంది హాజరు గురించి ముఖ్య పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించిన ఇన్విజిలేటర్లను బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏఎన్ఎంలు అందుబాటులో ఉన్నారా లేరా అని ఆరా తీశారు. గణపురం మండలంలోని జెడ్పీహెచ్ఎస్ చెల్పూర్‌లో 312 మందికి 224మంది హాజరు కాగా 88మంది హాజరు కాలేదన్నారు. కేటీపీపీ లోని డీపీఏ పాఠశాలలో 239 మందికి 173 హాజరుకాగా 66మంది పరీక్షలు రాయలేదన్నారు. గణపురం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 216మందికి 163 మంది హాజరు కాగా 53మంది పరీక్షలు రాయలేదని అన్నారు. టీఎస్ మోడల్ పాఠశాలలో 360 మందికి 263 మంది హాజరు కాగా 97మంది పరీక్షలు రాయలేదన్నారు. గాంధీనగర్ లోని సిఎస్ఐ పాఠశాలలో 216మందికి 158మంది హాజరు కాగా 58 మంది పరీక్షలు రాయలేదన్నారు. అలాగే పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు డీఎస్పి సంపత్‌రావు పరిశీలించారు.





మావోయిస్టుల కుట్ర భగ్నం..


- మందు పాతరలను నిర్వీర్యం చేసిన పోలీసులు
- ముమ్మరంగా బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ-ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు ములుగు జిల్లాలోని వెంకటాపురం మండల పరిధి అటవీ ప్రాంతంలో ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించి నిర్వీర్యం చేయడం కోసం ములుగు జిల్లా పోలిస్, బిడి టీం బృందాలు ముమ్మర తనిఖీలు చేపడుతున్న విషయం విధితమే. ఆదివారం ఉదయం వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధి వీరభద్రవరం గ్రామ అటవీ సమీపంలో సాధారణ ప్రజలు తిరిగే కాలి బాటల వెంట మావోయిస్టులు అమర్చిన నాలుగు ఐఈడీఎస్(మందు పాతరలను) గుర్తించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. అందులో మూడు ఐఈడిఎస్ పేలిన స్థితిలో గుర్తించామని, ఇవి పేలడం ద్వారా అటవీ వన్యప్రాణులైన ఒక ముళ్ళ పంది ఒక కొండెంగా, ఒక పెంపుడు కుక్క మృత్యువాతపడ్డాయని అన్నారు. వాటి కళేబరాలను గుర్తించామని, ఇంకో పేలని ఐఈడీని కూడా గుర్తించి దానిని సురక్షితంగా పోలీసులు నిర్వీర్యం చేశామని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సంరక్షణ కోసం ములుగు జిల్లా పోలీసులు నిరంతరం ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్టు తెలిపారు. మావోయిస్టులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం మందు పాతరలను అమర్చడంతో అమాయక ప్రజలు, వన్యప్రాణులు, పెంపుడు జంతువుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం జరగకుండా మావోయిస్టులు ఆదివాసి నివాసాలు, అటవీ ప్రాంతంలో అమర్చిన మందు పాతరలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులకు ప్రజలు సహకరించొద్దని అన్నారు. వారికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.







ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- తాడిచెర్ల హైస్కూల్ హెడ్‌మాస్టర్ మల్కా భాస్కర్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన అందుతుందని మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కర్‌రావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ 5వ తరగతి పూర్తి చేసిన 52 మంది విద్యార్థులను 6వ తరగతిలో అడ్మిషన్లు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం ఉచి తంగా అందిస్తున్నట్టు తెలిపారు. బడిడు పిల్లలను చేర్పించాలని ర్యాలీలు, కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా 'బడిబాట' ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠవాల హెచ్‌ఎం బి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మహాముత్తారం మండలంలోని పలు గ్రామాలలో బడిబాట ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలో చేరితే ఉచిత విద్య, దుస్తులు, హాస్టల్ సౌకర్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, రాజయ్య, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'లక్ష్మణ్ బాబు' ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కుటుంబ సమే తంగా మల్లూరుకు వచ్చిన ఆయనకు అలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వాగతం పలికారు. గర్భాలయంలో, క్షేత్రపాలకురాలు దైత వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆలయ చరిత్రను, స్థల పురాణాన్ని వారికి వివరించారు. వేదాశీర్వాదం ఇచ్చి స్వామివారి శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను లక్ష్మణ్‌బాబు కుటుంబ సభ్యులకు అందజే శారు. అయన వెంట కాకులమర్రి ప్రదీప్‌రావు, మల్లూరు దేవస్థానం చైర్మన్ ముకుందం, బీఆర్ఎస్ నాయకులు పూజారి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 2003-04 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు తాడిచెర్ల పాత హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. అలనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల క్రితం విద్య బోధన చేసిన గురువులను ఆహ్వానించి సన్మానించారు. ఇటీవల మరణించిన పూర్వ విద్యార్థుల పట్ల సంతాపం తెలిపారు.

పోలీసుల ప్రత్యేక తనిఖీలు



నవతెలంగాణ - ములుగు

ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ ఆదేశాలతో పస్రా సర్కిల్ పరిధి గోవిందరావుపేట, చల్వాయిలో సీఐ శంకర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ములుగు మండలంలో గట్టమ్మ ,జంగాలపల్లి లో సీసీఎస్ సీఐ అనుముల శ్రీనివాస్‌లు ఆకస్మిక డ్రైవ్ నిర్వహించారు. ఇసుక రవాణా చేయడానికి కావాల్సిన అనుమతులను పరిశీలించారు. ముఖ్యంగా వే బిల్స్‌ను తనిఖీ చేశారు. అధిక లోడ్‌తో ప్రయాణిస్తున్న ఇసుక లారీలపై చర్యలు తీసుకున్నారు. అధిక లోడ్‌తో గాని, సరైన బిల్స్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, లారీలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. లారీలను అనుమతి లేకుండా రోడ్లపై నిలపొద్దని సూచించారు.

ఇసుక లారీలు సీజ్

నవతెలంగాణ- మంగపేట

ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 8 ఇసుక లారీలను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు ఎస్సై గోదరి రవికుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని కమలాపురం గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఎనిమిది లారీలను గుర్తించి సీజ్ చేసినట్లు వెల్లడించారు. సీజ్ చేసిన లారీలలో నిబంధనలకు విరుద్ధంగా ఒక్కొక్క లారీకి 10 టన్నుల ఇసుకను అధికంగా వేసినట్లు తెలిపారు. ఇసుక క్వారీల నిర్వాహకులు నిబంధనలను విస్మరించి లారీలలో ఓవర్ లోడ్ వేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్

జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి



నవతెలంగాణ - ములుగు

ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతోపాటు, ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు మురహరి భిక్షపతి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సీనియర్ ఉద్యమకారుడు జలగం మోహన్ రావు అధ్యక్షతన ములుగు జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. మురహరి బిక్షపతి హాజరై మాట్లాడారు. ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు, ప్రతి ఉద్యమకారునికి పెన్షన్, మిగతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీ వేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లను వెంటనే నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యమకారులు గరిగే రఘు, బైకని ఓదెలు, గడ్డమీది భాస్కర్, బత్తుల రాణి, మేడుదుల వెంకన్న, దర్శనాల సంజీవ, కడారి తిరుపతి, కొండి రమేష్, బానోతు గోపి చందు, కొండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మెట్టుపల్లి గ్రామానికి చెందిన కోటగిరి ప్రశాంత్(29) గతంలో ఓ ప్రయివేటు హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషన్‌గా పనిచేసేవాడు. ఇటీవలే అప్పు తెచ్చి జిల్లా కేంద్రంలో సొంతంగా ప్రయివేటు ల్యాబ్ పెట్టుకున్నాడు. ల్యాబ్ సరిగా నడవకపోవడంతో తెచ్చిన అప్పు పెరిగి పోవడంతో అప్పు ఎలా తీర్చాలని కుటుంబ సభ్యులతో చెపుతూ బాధపడేవాడు. శనివారం ఉదయం బయటకు వెళ్లి రాత్రి11 గంటలకు ఇంటికి వచ్చి స్నానం చేస్తానని భార్యతో చెప్పి వెళ్ళాడు. తిరిగి రాకపోవడంతో తలుపు తీసే ప్రయత్నం చేయగా గడియ వేసి ఉంది. తలుపు సందులో నుండి చూడగా జామ చెట్టుకు ఉరేసుకుని మృతి చెంది ఉన్నాడు. మృతుని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.